## ప్రజా సమస్యలను పరిష్కరించాలి



రాయచోటి, నవంబర్ 10 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సంతృప్తి స్థాయిలో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో కూడిన పరిష్కార మార్గం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్నవి, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలిపెట్టకుండా నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో,బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారి వారికి వివిధ రకాలఅర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి సర్వేయర్ భరత్ కుమార్,జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, డ్వామా పిడి వెంకటరత్నం, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బండ్లపై స్వామిత్వ గ్రామసభ

నిమ్మనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

నిమ్మనపల్లె మండలం బండ్లపై గ్రామ పంచాయితీలో స్వామిత్వ గ్రామసభ సోమవారం నిర్వహించారు. ఈ గ్రామసభల్లో గ్రామంలోని గ్రామకంఠంలోని ఇండ్లు, స్థల యజమానులు సమక్షంలో నిర్వహించి పిపిఎంపై చదివి వినిపించడం జరిగింది. వీటిపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే 21లోపు పరిష్కరించగలమని తెలిపారు. రాబోయే రోజుల్లో యజమాని ప్రాపర్టీ కార్డులు పంపిణీ కొరకు ప్రక్రియ వేగవంతంలో భాగంగా పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి సర్వే, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ బాలరాజు, పంచాయితీ కార్యదర్శి మహ్మద్, స్వామిత్వ బృందం పాల్గొన్నారు.

## మండల కేంద్ర రోడ్డుకు మహార్ధశ

కురబలకోట, నవంబర్ 10 ప్రభాతవార్త :



సిసిరోడ్డు నిర్మాణానికి చర్యలు

మండల కేంద్రమైన కురబలకోట మెయిన్‌రోడ్డు అభివృద్ధికి చర్యలు చేపట్టారు. కొద్దిపాటి వర్షానికే ఈ రోడ్డు గుంతలపడి రొచ్చుగా మారేది. ప్రజల రాకపోకలకు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. వాహనాలు, ద్విచక్రవాహనాలు వెళ్ళాలంటే వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యేవారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్ల దుస్థితిపై కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టింది. కురబలకోట మెయిన్‌రోడ్డు, తోటవీధిలోని సిసిరోడ్లు, డ్రైనేజి పనులకు రూ.5లక్షలు మంజూరు చేసినట్లు ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. గత మూడు రోజుల నుంచి ఈ రోడ్డు పనులను చేపట్టారు.

## దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయాలి

మదనపల్లె క్రైమ్ నవంబర్ 10 ప్రభాతవార్త.



గిరిజనులపై దాడికి పాల్పడిన బిజెపి రాజంపేట పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కోసూరి భవానిని అరెస్ట్ చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మూడే ప్రసాద్ నాయక్, కుర్ర సురేందర్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లి టౌన్ సరస్వతినగర్‌లో నివాసం ఉన్న ముఖ్య రామ్మూర్తి కమలమ్మ, రవీంద్ర నాయక్‌లతో పాటు అదే ప్రాంతంలో నివాసం ఉన్న గిరిజనుల పట్ల కోసూరి భవాని కక్ష కట్టి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై రెండు రోజుల క్రితం మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి ఫిర్యాదు చేయగ, ఎస్పై ఫిర్యాదుదారులు నిలబెట్టి, కోసూరి భవానిని కుర్చీలో కూర్చోబెట్టి అతనికి వత్తాసు పలకటం జరిగిందన్నారు. దీంతో తాము నీరసంగా దిగడంతో భవానిపై చర్యలకు ఉపక్రమించడం జరిగిందన్నారు. అనంతరం తాలూకా పోలీసులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మదనపల్లి జిపిఎస్ పట్టణ అధ్యక్షులు బి నర్సింలు నాయక్, జిపిఎస్ డివిజన ప్రధాన కార్యదర్శి మునిస్వామి నాయక్, జిపిఎస్ డివిజనల్ యువజన నాయకుడు మల్లేష్ నాయక్, దాడికి గురైన బుక్య రామ్మూర్తి నాయక్ తో పాటు గిరిజన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

### ఆదివాసి గిరిజన తెగల వారిని కాపాడిన బిజెపి నేతలు

కడప కార్పొరేషన్ నవంబర్ 10 ప్రభాతవార్త:



ఆదివాసి గిరిజన తెగలకు చెందిన వారికి భోజన వసతి ఏర్పాటు చేయకుండానే చేపలు పట్టడానికి తీసుకురావడం అన్యాయమని కడప జిల్లా బీజేపీ అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బా రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా డాక్టర్. శివా నాయక్ అన్నారు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కోడుమూరు సమీపంలో గల నదిలో చేపలు పట్టడానికి ఒక ఏజెన్సీ వారు ఆంధ్ర, ఒరిస్సా బోర్డర్ లో ఉండి 15 మంది ఆదివాసీ గిరిజన తెగలకు చెందిన వారిని తీసుకు వచ్చారని వెల్లడించారు. వారికి ఎటువంటి సదుపాయాలు కల్పించలేదనీ, నది ఒడ్డున వుండే అటవీ ప్రాంతంలో ఉంచారనీ తెలిపారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు పాంగి రాజా రావు ఆదివాసి గిరిజన తెగలు పడుతున్న బాధల గురించి సమాచారం ఇవ్వడంతో.. తక్షణం స్పందిస్తూ స్థానిక ఒంటిమిట్ట సీఐ టి. బాబు, రైటర్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లమన్నారు. ఆదివాసి గిరిజనులను అటవీ ప్రాంతం నుంచి క్షేమంగా తీసుకురావడం జరిగింది. భోజనము మంచినీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసి సోమవారం కడప నుంచి విశాఖపట్నంకు వెళ్లే రైలులో ఆదివాసి గిరిజనులను పంపించడం జరిగిందన్నారు. ఆదివాసుల గిరిజన తెగల వారికి అండగా నిలబడి వారిని రక్షితంగా స్వస్థలాలకు వెళ్లడానికి సహకరించిన ఒంటిమిట్ట సీఐ బాబు, హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌లకు ధన్యవాదములు తెలిపారు.

## గుండెపోటుతో రిటైర్డ్ కండెక్టర్ మృతి

తంబళ్లపల్లె నవంబర్ 10 ప్రభాతవార్త ః

మండలం రేణుమాకులపల్లి పంచాయతీ మిట్టమాలపల్లికు చెందిన జి రెడ్డప్ప సోమవారం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రెడ్డప్ప మృతి చెందాడు. మంగళవారం మిట్టమాలపల్లిలో రెడ్డప్ప ధనక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## హలో దళితుడా చలో ఢిల్లీ..

సుండపల్లి,నవంబర్ 10, ప్రభాతవార్త :



భారతదేశ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సిజే గవాయి పై జరిగిన దాడి సిగ్గుచేటని దాడిని ఖండిస్తూ హలో దళితుడా చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 17న ఢిల్లీలో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సోమవారం సుండుపల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర హలో దళితుడా చలో ఢిల్లీ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు గడ్డం నాగలేసు మాదిగ.గౌరవ అధ్యక్షులు వీరనాగాయ్య మాదిగ యువ నాయకులు బాలిపోగు వేకటేష్ మాదిగ మంద రమేష్ మాదిగ,గడ్డం కుమార్ మాదిగ, హరీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల మున్సిపాలిటీ పచ్చ జెండా ఎగరేస్తాం

పులివెందుల, నవంబర్ 10 ,ప్రభాత వార్త :



రాష్ట్రంలో త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీలో పచ్చ జెండా ఎగరేస్తాం అని వైకాపా ప్రభుత్వ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాటించిన విధానాలే పాటిస్తామని, దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయాలకే జగన్ మంగళం పడుతున్నాడు అని పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం బ్రాహ్మణపల్లి గ్రామంలోని స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిపై వైకాపా నాయకులు అవాకులు చవాకులు చేయడం మానుకోవాలని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీ కైవశం చేసుకొని పులివెందుల కంచుకోటపై టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని, మీరు నేర్పిన విద్యతోనే మేము వెళ్తామన్నారు. వైకాపా నాయకులు ఆదినారాయణ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఆదినారాయణ రెడ్డి చెప్పిన విధంగానే జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా నాయకులను పోటీ చేయనీయడం జరగదన్నారు. సతీష్ రెడ్డి నువ్వు ఎన్ని రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన నీకు పులివెందులలో ఓటు హక్కు లేదని నీకు ఉండేది వేంపల్లిలో అని నీకు పులివెందులలో నిలబడే హక్కు లేదన్నారు. ఆదినారా యణ రెడ్డి పై లేనిపోని మాటలు మాట్లాడడం వైకాపా నాయకులు మానుకుంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పి-4 పథకంలో భాగంగా అట్లాస్ పంపిణీ

కలికిరి, నవంబరు 10, ప్రభాతవార్త:



రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పి-4 పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కలకడ మండలం కదిరాయచెరువు పంచాయతీలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు అట్లాస్ స్థానిక సర్పంచ్ ప్రసన్న కమలనాథ్ అదే విధంగా దాత రత్నయ్యలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత రత్నమయ్య రూ.16వేలు విలువ చేసే పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. జరగనున్న పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన వారికి మొదటి బహుమతి రూ.5వేలు, 2వ బహుమతి రూ.3వేలు, 3వ బహుమతి రూ.2వేలు చొప్పున అందజేయడం జరుగుతుందని దాత రత్నయ్య, సర్పంచ్ ప్రసన్న కమలనాథ్‌లు పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పి4 అమలులో భాగంగా తెదేపా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కోట కొండ లక్ష్మీప్రసన్న కమలనాథ్ కదిరాయ చెరువు గ్రామ పంచాయతీలో అభివృద్ధి కోసం అర్హత కలిగిన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా తన వంతు సహాయ సహాయ సహకారాలు ఉంటాయని కదిరాయ చెరువు గ్రామ పంచాయతీ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్ ను పరిశీలించిన ఎంపీడీవో



దువ్వూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:

దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో 30 లక్షలతో నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ ను ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏఈ సుబ్రహ్మణ్యంలు పరిశీలించారు. స్మార్ట్ కిచెన్‌ను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. స్మార్ట్ కిచెన్ ద్వారా మండలంలోని అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకం వెళుతుందని అన్నారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో టౌన్ ఇంచార్జ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కేదారేశ్వరస్వామి నోములు వ్రతం

పీలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:

స్థానిక శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం మూడో సోమవారంను పురష్కరించుకుని మహిళలు కేదారేశ్వరస్వామి వ్రతం భక్తి శ్రద్దలతో చేపట్టారు. ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. అనంతరం పలువురు మహిళా భక్తులు ఆలయంలో కేదారేశ్వరస్వామి వ్రతం చేపట్టి నోములు నోచుకున్నారు. నోము దారాలు ధరించారు. ఆలయ ప్రధాన అర్చకులు కుమార్స్వామి నోముల వ్రతం గూర్చి కథను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పులివెందుల నవంబర్ 10 ప్రభాత వార్త :

ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం నిరసిస్తూ వైకాపా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ప్రజా ఉద్యమం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి అని పార్టీ కార్యాలయం నుంచి సోమవారం ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న వైద్య కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజా ఉద్యమానికి మద్దతుగా పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి నాయకత్వం లో స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నియోజకవర్గ స్థాయి నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందనీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి వైయస్ మదన్ మోహన్ రెడ్డి, ఎస్వీ సతీష్ కుమార్‌రెడ్డి, యువ నాయకులు దుష్యంత్ రెడ్డి తదితర నాయకులు పాల్గొనడం జరుగుతుందనీ కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని పిలుపు నిచ్చారు.

## ఉపాధ్యాయ సమస్యలపై పరిష్కారాని కృషి

వేంపల్లె:నవంబర్ 10:(ప్రభాత వార్త)



విద్యారంగంలో ఉపాధ్యాయుల సమస్యలపై పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి అన్నారు. ఆ మేరకు ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షునిగా వేంపల్లెకు చెందిన నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు రెండేళ్లకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మోలాలి, పరిశీలకుడు రాష్ట్ర అదనపు కార్యదర్శి శివశంకర్ లు వ్యవహరించారు. సోమవారం నూతన కార్యవర్గ వివరాలను రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు సురేష్ బాబు ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, ఆర్థిక కార్యదర్శి సుబ్రమణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లు మల్లు రఘునాథ్ రెడ్డి, ఇలియాస్ బాషా, బాలగంగిరెడ్డి, గురుకుమార్, దాదాపీర్, వెంకట సుబ్బయ్య, చెన్నకేశవరెడ్డి, రవిశంకర్ రెడ్డి, పెంచలయ్య, వెంకటేశ్వర బాబు, కుండా భాస్కర్, మస్తాన్, కృష్ణారెడ్డి, వెంకట సుబ్బయ్య, జీసిఎం రెడ్డి, కరీం, చంద్రశేఖర్, రవికేశవ్ రావు, పుల్లయ్య, చంద్రహాసరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి, నాగేంద్ర, భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా తో పాటు జిల్లా ఆయా విభాగాల్లో సభ్యులు నియమితులయ్యారు.

## స్వర్గీయ సిపి బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడు

వేంపల్లి: నవంబర్ 10 (ప్రభాత వార్త):



స్వర్గీయ సి పి బ్రౌన్ దొర తెలుగు భాషోద్ధారకుడని, తెలుగు సూరీడని, ఆయన జయంతిని అధికార పూర్వకంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. స్వర్గీయ సి పి బ్రౌన్ 227 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు వేంపల్లి లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ బ్రౌన్ దొర ఆంగ్లేయుడు అయినప్పటికీ, ఈస్ట్ ఇండియా కంపెనీ తరఫున భారత్ లో అధికారిగా ఉంటూ, కడపలో ఇల్లు కొనుక్కొని తెలుగు భాషను నేర్చుకుని, తెలుగు నిఘంటువును రచించి, వేమన పద్యాలు సేకరించి, ప్రచురించి తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. బ్రౌన్ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, బ్యాంక్ శ్రీనివాసులు, బద్రీనాథ్, వేమయ్య, వినయ్, మోలాలి తదితరులు పాల్గొన్నారు.

## బి.మఠం పోలీస్ స్టేషన్ రికార్డులు తనఖీ

బ్రహ్మంగారిమఠం నవంబర్ 10 ప్రభాతవార్త



బ్రహ్మంగారిమఠంలోని పోలీస్ స్టేషన్‌ను మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శనానికి వచ్చే భక్తులు ద్విచక్ర వాహనం, కార్లు,ఎక్కువగా వస్తూవుంటారు కావున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని, అలాగే రాత్రి సమయాల్లో బీట్ కు వెళ్లే పోలీసులు ప్రత్యేక దృష్టించాలని దృష్టి పెట్టి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, కేసులు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్, సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, పోలీస్ స్టేషన్ రైటర్ వెంకటన్న, హెడ్‌కానిస్టేబుల్ చిన్నసుబ్బయ్య, సిబ్బంది ఉన్నారు.

## అంబులం పూజలో లక్ష్మీప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం నవంబర్ 10 ప్రభాతవార్త:



సోమవారం రోజు సాయంత్రం మండలంలోని మల్లూరు గ్రామం, కురవపల్లికి చెందిన అయ్యప్ప స్వామి శ్రీనివాసులు పెట్టిన అంబులం పూజలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ మ్రప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమానికి వచ్చిన లక్ష్మీ ప్రసాద్‌రెడ్డిని అయ్యప్ప స్వాములు పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## స్కూలుపై చర్యలు ఏవి: ఏబీవీపీ

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పోరుమామిళ్ల నగరంలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నడుపుతున్నటువంటి పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని మూడు రోజుల క్రితం ఎంఈఓ వెంకటయ్య కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వినతిపత్రం ఇచ్చి మూడు రోజులు అవుతున్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారి నిమ్మకు నీరెక్కనట్లు ఉండటంపై అనేకమైనటువంటి సందేహాలు మాకు కలుగుతున్నాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యాశాఖ అధికారుల దగ్గర నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు తీసుకోకుండా నడిపిస్తున్నటువంటి పబ్లిక్ పాఠశాలపై చర్యలు తీసుకోండి అయ్యా... అని వినతిపత్రం ఇస్తే పాఠశాల గురించి నోరు మెదపకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, చంద్ర, కార్తీక్, సాయి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే స్వచ్ఛభారత్ క్లీన్ అండ్ గ్రీన్

లక్కిరెడ్డిపల్లి నవంబరు 10, ప్రభాత వార్త




మండలంలోని ఏపీ మోడల్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులచేవి సోమవారం చౌటుపల్లి లో స్వచ్ఛభారతి , క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలో భాగంగా ర్యాలీ నిర్వహించి చౌటపల్లిలో డ్రైనేజ్ మురికి నీరు చెత్తాచెదారం కంప చెట్లు పిచ్చి మొక్కలను తొలగించారు ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రతనో ప్రజలు పాటించాలన్నారు ఇంటి వాగిల్లో బట్టలు ఉతికి నీళ్ల పోయి రాదని పశువులు మేకలు, బర్రెలు, రోడ్లమీద కట్టేయరాదని ప్లాస్టిక్ పేపరు కవర్లు వాడకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరాల రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సగర,ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా సీతంపల్లి చంద్ర

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రముఖ న్యాయవాది సీతంపల్లి గ్రామ వాస్తవ్యులైన పేట చంద్రశేఖర్ కు ఆంధ్రప్రదేశ్ సగర,ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నంద్యాల కొండా రెడ్డి ల అభ్యర్థన మేరకు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి డైరెక్టర్ పదవి పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి తన ధన్యవాదాలు తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు చింతపల్లి చంద్రను అభినందించారు.



## ఘనంగా టిప్పుసుల్తాన్ జయంతి



నివాళులర్పిస్తున్న దృశ్యం

మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :

టిప్పుసుల్తాన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం బెంగుళూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద వీసికే పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీసికే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ గొప్ప దేశభక్తుడని ఆయన చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలన్నారు. అనంతరం తెలంగాణ మహాకవి అందెశ్రీ ఆకస్మిక మృతిపై ఆయనకు బాస్ కార్యాలయంలో సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలమోహన్, తెట్టు శ్రీనివాసులు, తలారి క్రిష్ణ, బురుజు రెడ్డిప్రసాద్ పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

దువ్వూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కు సంబంధించి పలు సమస్యలు రాగా వాటిని సంబంధిత విఆర్వోలకు అందజేశారు. అలాగే పలు గ్రామాల్లో రోడ్లు సరిగా లేవని రోడ్లు వేయాలని వినతి పత్రాలు అందజేశారు. వాటిని పంచాయతీరాజ్ ఏఈ సుబ్రమణ్యంకు అందజేశారు. అనంతరం సిబ్బంది సమావేశం నిర్వహించి వచ్చిన సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రతిరోజు జిల్లా అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతి పత్రాలపై సమీక్ష చేస్తున్నారని అందుకు అనుగుణంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్షి ్మ నారాయణ, ఏఈ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 12న భారీ ర్యాలీని విజయవంతం చేయండి

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:



ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఈ నెల 12న జరగనున్న భారీ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రభుత్వమే చూసుకోవాలని, వాటిని ప్రైవేటీకరణ చేస్తే పేదలకు మెరుగైన వైద్యం దూరమవుతుందన్నారు. గత కొన్ని రోజులుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజక వర్గ వ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా తమ మద్దతు తెలిపినట్లు తెలిపారు. ఈ అన్యాయ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, ఈ నెల 12న బద్వేలు నియోజకవర్గంలో వేలాదిమంది పాల్గొనే భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సింగ సాని గురు మోహన్, నియోజకవర్గ పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్, సీఎం భాష, హనుమంతు రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, సుందర్ రామిరెడ్డి, పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మాజీ ఆప్కాస్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం, టేకురుపేట సర్పంచులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, కల్లూరు రమణారెడ్డి,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రామ సుబ్బారెడ్డి, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా మేధావుల విభాగాల ఎడ్యుకేట్ నెంబర్ గాజులపల్లె రవి చంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ మరియు పోరుమామిళ్ల మండలం అబ్బర్వర్ ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ మనీ,ఎంపీటీసీ ఇషాక్, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, పార్టీ నాయకులు గంటా రమణారెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, డాక్టర్ మాబు, అనిల్, సుబ్రహ్మణ, శివయ్య, జెకె, సచివాలయం కన్వీనర్ షరీఫ్, హుస్సేన్, పెసల గణేష్, సయ్యద్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీని విజయవంతం చేయండి..

### వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమ పోస్టర్ల ఆవిష్కరణ

తొండూరు నవంబర్ 10 ప్రభాతవార్త :

మండలంలోని ఇనగలూరు గ్రామ బస్టాప్ సమీపంలో వైయస్సార్ విగ్రహం వద్ద సోమవారం ఉదయం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ భూమి రెడ్డి రవీంద్రా రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి ఈనెల 12వ తేదీన చేపట్టే వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమ నిరసన కార్యక్రమం ర్యాలీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు పులివెందులలో నిరసన ర్యాలీ చేస్తున్నామని,ఈ ర్యాలీని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకుడు బండి రాముని రెడ్డి తాలుకా ప్రధాన కార్యదర్శి యాడికి ధశరధరామిరెడ్డి రెడ్డి కొప్పల బంగారు మునెయ్య జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యుడు ఎస్ లక్ష్మి రెడ్డి జిల్లా మేధావుల కమిటీ ఉపాధ్యక్షుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి దేవర శ్రీనివాసులు రెడ్డి వైకాపా నాయకులు యాడికి బాబు కుదుమల మధుసూదన్ రెడ్డి మార్తల గురుమోహన్ రెడ్డి చల్ల రమేష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో పారిశుద్ధ్య లోపం,

మైదుకూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణ మున్సిపాలిటీ స్వరాయపల్లె రోడ్డులో పారిశుద్ధ్య లోపం స్పష్టంగా కనిపిస్తుంది. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పారిశుద్ధ్య సమస్యలు రాకుండా ప్రజలకు అసౌకర్యంగా లేకుండా స్వచ్ఛభారత్ లో భాగంగా పారిశుద్ధ్య పనులు పరిశుభ్రంగా చేయాలని పదేపదే అధికారులకు చెప్పుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు, స్థానిక 11వ వార్డు సర్వాయిపల్లి రోడ్డు లో నిత్యం స్కూల్ పిల్లలు స్కూల్స్ ఉన్నచోట కంపు వాసనతో విద్యార్థులు, ప్రజలు, నివాసాలు ఉంటున్న వీధివాసులు. అంతేకాకుండా బద్వేల్ రోడ్డు వాసవి నగర్ లో నివాసాల మధ్యనే సిమెంట్ రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు, అదే వీధిలో టీవీఎస్ స్కూల్ దగ్గర్లో వ్యర్థ పదార్థాలతో కంపు కొడుతూ పందులు విపరీతంగా ఉన్నాయి. ఇలాంటి వాటిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. శానిటైజ్ వాళ్ల మాత్రం నామమాత్రంగా చెత్తను సేకరించి వెళ్తున్నారు. ఒకపక్క పందులు మరొక పక్క ఈ వాసనకు భరించలేకపోతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు.



## పోషకాహారంతో రక్తహీనతను నివారించండి

బద్వేలు, నవంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రామ్ జరగడమైనది. ఈ ప్రోగ్రాంలో డాక్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కాన్పు సమయంలోను ఏదైనా చిన్నచిన్న రుగ్మతలు ఉన్నా 108 వాహనాన్ని ఉపయోగించుకుని ఆస్పత్రులకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోషకాహారం గురించి ఆసుపత్రుల్లో జరుగు కాన్పుల విషయాలను గురించి జననీ సురక్ష ప్రోగ్రాం జననీ శిశు సురక్ష ప్రోగ్రామ్ గురించి వాటి యొక్క ఆవశ్యకతను గురించి గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.రాజేష్ కుమార్ స్త్రీ వ్యాధి నిపుణురాలు శివ లలిత ప్రైవేట్ సంజీవిని హాస్పిటల్ బద్వేల్ మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏఎన్‌యంలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు

రామసముద్రం నవంబర్ 10 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో 39 మంది గర్భిణీలకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, రక్తపోటు హీమోగ్లోబిన్ పరీక్షలతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేశారు. డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టిక ఆహారం పాలు, గుడ్లు, ఆకుకూరలు బాగా తీసుకోవాలని ప్రతి రోజు నడవాలని ఎప్పటికప్పుడు డాక్టర్ సలహాలు తీసుకోవాలన్నారు. డాక్టర్ సలహాలు పాటిస్తే మహిళలకు సురక్షిత ప్రసవం అవుతుందన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే అధికారం లక్ష్యం

ముద్దనూరు,నవంబర్ 10, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీలలో పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా అధికారులు పని చేయాలని జిల్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఓబులమ్మ, జమ్మలమడుగు డివిజనల్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటింటి చెత్త సేకరణపై స్థానిక ప్రజలతో చర్చించి వర్షపు నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కాళీ ప్రదేశాలలో నీరు నిల్వ ఉంటే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ వేణి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు,పంచాయతీ కార్యదర్శి సౌభాగ్యలక్ష్మి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ గుర్తింపు వెంటనే రద్దు చేయాలి

ఎడ్యుకేషన్ నవంబర్ 10 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ చైతన్య కె7 బ్రాంచ్లోని 9వతరగతి విద్యార్థి జస్వంతి మృతి పై సమగ్ర విచారణ చేయాలని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొద్దున 7:30 కి స్కూల్ యాజమాన్యం నుంచి తల్లిదండ్రులకి ఫోన్ కాల్. విషయం దాచిపెట్టి ఆరోగ్య సమస్యలు ఉన్నాయని ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్తున్నామని చెప్పారన్నారు. కడప ప్రైవేట్ హాస్పిటల్‌కు చేరుకున్న తల్లిదండ్రులకు పల్స్ లేదని డాక్టర్స్ చెప్పడంతో మెడ చుట్టూ ఉరి వేసుకున్న ఆనవాళ్లు కనపడంతో అనుమానస్పదంగా ఉందని స్కూల్ వాళ్ళని అడుగుగా బాత్రూమ్‌లో ఉరి వేసుకుందని చెప్తున్నారని. వారే మా పిల్లని హత్య చేశారని విద్యార్థిని తల్లిదండ్రులు చెప్తున్నారనీ విద్యార్థుల మరణాలకు శ్రీ చైతన్య పాఠశాలలు నిలయాలుగా మారాయని ఎటువంటి ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విద్యార్థుల మరణానికి కారణం అయిన శ్రీ చైతన్య యాజమాన్యం మీద క్రిమినల్ కేసు నమోదు చేసి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి తల్లిదండ్రులకు కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు దాన కిషోర్ ప్రొద్దుటూరు అధ్యక్షులు తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

పీలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:



పోస్టర్ల ఆవిష్కరిస్తున్న దృశ్యం

మాలమహానాడు రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ పిలుపునిచ్చారు మహాసభ ద్వారా మాలమహానాడు తన లక్ష్యాలను సాధించడానికి మహాసభ ఒక వేదికగా ఉపయోగపడుతుంది. ఈ నెల 16 ఆదివారం మదనపల్లిలోని CSI JCM కమ్యూనిటి హాలులో జరుగు మహాసభకు ఆంధ్ర, తెలంగాణ,తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాల మాల మేధావులు, సామాజిక కార్యకర్తలు వస్తున్నారని, జయప్రదం చేయాలని పీలేరు మాలమహానాడు మండల ప్రచార కార్యదర్శి పులిచెర్ల నాగేంద్ర ఆధ్వర్యంలో నాలేవాండ్లపల్లి ఎస్సీ కాలనీలో కరపత్రాలను ఆవిష్కరించారు కార్యక్రమంలో నాగరాజు, భాస్కర్,రాజు, హరి క్రిష్ణ, ప్రసాద్, హేమంత్ కుమార్, మణి, శేఖర్, రెడ్డి, విజయ్, సోమక్క, చిట్టెమ్మ, ఎర్రమ్మ,భారతి, చిన్నక్క పాల్గొన్నారు.

## పీలేరులో క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేయాలి

పీలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:



క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కు వినతి

పీలేరులో క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని నేడు దళిత బహుజన విద్యార్థి విభాగం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బద్దె భానుప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శివకుమార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడా అవకాశాలు కల్పించడం, స్థానిక ప్రతిభను గుర్తించి పీలేరు పట్టణంలో ఎంతోమంది యువత ఎంతో ఉత్సాహంతో ప్రతిభను కనబరుస్తూ క్రీడల్లో రాణిస్తున్నారని ఐతే కనీస సౌకర్యాలు, ప్రోత్సాహం లేక చాలా ఇబ్బందిలకు గురవుతున్న యువతకు పట్టణానికి ఒక క్రికెట్ క్లబ్ మంజూరు చేస్తే ఖచ్చితంగా పీలేరు పట్టణం నుంచి దేశ పేరు ప్రఖ్యాతలను ప్రపంచ వ్యాప్తంగా రాణిస్తారన్నారు. కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు మద్దెల వినోద్ కుమార్, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, ఎ.పి. యం.ఆర్.పి.యస్.జిల్లా అధ్యక్షులు వేలూరు గురునాథం, పీలేరు మండల అధ్యక్షులు సద్దల రామచంద్ర,వాసు తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి గంధాలయ వారోత్సవాలు

మైదుకూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:

14వ తేదీ నుంచి 20వ వరకు మైదుకూరు పట్టణ కడప రోడ్డులో ఉన్న గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించినట్లు గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ పేర్కొన్నారు. 14న వారోత్సవాల వేడుకలు, పిల్లల దినోత్సవం 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయం పితామహులకు నివాళులు అర్పించుతారు,17న అన్ని పాఠశాలలో వ్యాసరచన పోటీ పరీక్షలు, 18న చిత్రలేఖన, 19న బహుమతుల ప్రధానం, 20న ముగింపు వారోత్సవాల్లో పాల్గొనేవారు 8074617819 సంప్రదించగలరు.

# సమిష్టి కృషితో వైసిపిని బలోపేతం చేసుకుందాం : శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె; నవంబర్ 10, ప్రభాతవార్త



జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి అభివృద్ధి చెందిన పట్టణాలకు ధీటుగా రాయచోటిని అభివృద్ధివైపు నడిపించానని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దప్పేపల్లె, కోనంపేట లక్కిరెడ్డిపల్లిటౌన్, గ్రామాల ప్రజలు వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ – కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్‌రెడ్డి, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చక ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు మోసాగిస్తున్నారని,ఎన్నికల సమయంలో చంద్రబాబు 400 హామీలను ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేద్దామన్నారు. పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని భరోసా నిచ్చారు. సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని ఆయన కోరారు. వైఎస్ జగన్ పిలుపు మేరకు పార్టీ కమిటీలన్నింటినీ పూర్తి చేసుకోవాలన్నారు మాజీ సీఎం జగన్ విజన్‌లో భాగంగా స్థాపించబడిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, అనేక పేద కుటుంబాలకు ఆశగా మారాయన్నారు. అలాంటి సంస్థలను ప్రైవేటు వర్గాలకు అప్పగించాలన్న ప్రభుత్వం దురాలోచన చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వ తీరును ప్రశ్నించేందుకు, ప్రజల నిబద్ధతను నిరూపించేందుకు, కోటి మంది సంతకాల రూపంలో అభిప్రాయాన్ని గవర్నర్‌కు వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ అంబానీ రెడ్డయ్య మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, మాజీ వైస్ ఎంపీపీ సిద్దక రామచంద్రారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఎర్రంరెడ్డి, వెంకటరమణ, రెడ్డెయ్య, చెంద్రాయుడు, వెంకటనారాయణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సయ్యద్ అమీర్, చాన్ బాషా, గజేందర్ రెడ్డిపలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా ఆనంద్‌కుమార్

గాలివీడు, నవంబర్ 10(ప్రభాతవార్త):



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం మారువేణి ఆనంద్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 10 కార్పొరేషన్లకు సంబంధించి బోర్డు డైరెక్టర్ల నియామకాల జాబితాను ప్రకటించారు. అందులో భాగంగా గాలివీడు మండలం రాయచోటి నియోజకవర్గానికి చెందిన మారువేణి ఆనంద్‌కుమార్ దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయన్ను దాసరి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పజెప్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, నియోజకవర్గ టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. దాసరి సామాజిక వర్గ ప్రజల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగి గుండెపోటుతో మృతి

పీలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:

ఆర్టీసీ ఉద్యోగి జి రెడ్డప్ప గుండెపోటుతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం మృతి చెందారు. ఆయన దహన క్రియలు మంగళవారం తంబళ్లపల్లె మండలం వేణుమాకులపల్లి గ్రామంలో మిట్టమీద పల్లె వద్ద అంత్యక్రియలు నిర్వహిస్తారు.

## జమ అయ్యేంతవరకు దీక్షలు కొనసాగిస్తాం

ప్రొద్దుటూరు నవంబర్ 10 ప్రభాతవార్త



పొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌కు సంబంధించిన బకాయిలను గుత్తేదారుడు మున్సిపల్ ఖజానాకు పూర్తిగా జమ చేసేంతవరకు వైసిపి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక వినాయకనగర్ సమీపంలోని దీక్షా శిబిరంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2025 ఎగ్జిబిషన్ గుత్తేదారు ఇప్పటికీ బకాయిలు వున్నారని వివరించారు. తాము గతంలో డీఎస్పీ పూతి భావనను ఈ దీక్ష కోసం మద్దతు కోరితే ఆమె గత శనివారం వరకే ఇచ్చారని, ప్రస్తుతం ఆమె వ్యక్తిగత కారణాల వలన సెలవులో వున్నారని, ఇంచార్జ్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి తాను ఇంచార్జ్‌గా వున్న కాలంలో ఎటువంటి అనుమతులు ఇవ్వనని తెలపడంతో తాము మున్సిపల్ కార్యాలయం వద్ద కాకుండా ప్రవేట్ స్థలంలో ఈ దీక్ష నిర్వహిస్తున్నామని వివరించారు. తదుపరి దీక్ష అనుమతి, అసాంఘిక కార్యక్రమాలపై ఎస్పీని కలిసి విన్నవిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు నల్లదీసి జంగమయ్య యాదవ్ ఎస్టీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వనం చిన్న గంగాధర్, గోసా మనోహర్, గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## బోడ మల్లేశ్వరుని దర్శించుకున్న అజయ్ రెడ్డి

పెనగలూరు నవంబర్ 10 ప్రభాతవార్త



మండలంలో ఉన్నటువంటి తూర్పుపల్లి గ్రామంలో వెలిసిన బోడ మల్లేశ్వరి స్వామి భ్రమరాంబ ఆలయంలో పవిత్రమైన మూడో కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి తూర్పు పల్లి సమీపంలోని బోడ మల్లేశ్వర స్వామి భ్రమరాంబలను దర్శించుకున్నారు ఈ సందర్భంగా వేద పండితులు అజయ్ రెడ్డికి ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ రైల్వే కోడూరు నియోజకవర్గ వాలంటీర్ల విభాగం అధ్యక్షుడు పుచ్చకాయల శివశంకర్ ఈటిమాపురం మాజీ సర్పంచ్ మన్నూరు శంకర్ రెడ్డి తూర్పుపల్లి వైసిపి నాయకులు కోమటిరెడ్డి శంకర్ రెడ్డి కోడూరు మల్లికార్జున యానాదయ్య కూని ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా దేవాలయం వెలుపల వైసీపీ నాయకులు అజయ్ రెడ్డిని శాలు వాతో ఘనంగా సత్కరించారు.

## పార్టీ బలోపేతానికి కలిసి పనిచేద్దాం

సుండుపల్లె, నవంబర్ 10, ప్రభాతవార్త :



మండల పరిధిలో చిన్న గొల్లపల్లి, పొలిమేరపల్లి, సుండుపల్లి, మడితాడు, రాయవరం, గ్రామ ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతో జరిగిన రచ్చబండ కోటి సంతకాల సేకరణలో వైఎస్ఆర్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు సురేష్‌బాబు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాలివీటి మదన్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అకేపాటి మర్నాధ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేద్దామన్నారు. పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని భరోసా నిచ్చారు. విద్య, వైద్య రంగాలకు జగన్ హయాంలో పెద్దపీట వేశారని రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు అన్నారు. జగన్ హయాంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకువస్తే, వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈ ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు అజంతమ్మ, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఆర్మ్ రెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర నాయక్ చోహాన్ మరియు ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

పట్టణంలోని రాగిమానుకూడలి నందు సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చిత్రపటాలకు టిడిపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బాలు, వాల్మీకినాయకులు హరిక్రిష్ణ, జనసేన నాయకులు సందీప్‌లు మాట్లాడుతూ మదనపల్లెను జిల్లాగా చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తీసుకొంటున్న నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. మదనపల్లె జిల్లాగా ప్రకటించిన వెంటనే అభివృద్ది వేగవంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సందీప్, పూల నాగరాజు, సురేంద్ర, శీనూనాయక్, హరి, ప్రసాద్, దేవానాయక్ పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు

లక్కిరెడ్డిపల్లి నవంబరు 10 ప్రభాతవార్త



ఉలవలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులు ఇబ్బందులు పడకుండా రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచాడని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీనాయక్ మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉలవలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్‌లో వర్షాలు లేక పంటలు సాగు చేయదన్నారు. 12వ తేదీన జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండలానికి వరాలు జల్లు కురిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ వెంకటరామరాజు మాజీ ఎంపీటీసీ శంకరపు జయరాం, పకీరయ్య, అన్వర్, ఆంజనేయులు, రజాక్, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల భూములు కబ్జా

బ్రహ్మంగారిమఠం నవంబర్ 10, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కామ్రేడ్ సుందరయ్య భవనం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం మైదుకూరు నియోజకవర్గం కార్యకర్తల సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్ అధ్యక్షతన జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కడప జిల్లాలో పాలక, ప్రతిపక్ష పార్టీల ముఖ్య నేతలే వర్ణ సంక్రమ రాజకీయాలతో బడుగు, బలహీన వర్గాల భూములను కబ్జా చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా గ్రామీణ ధనిక పెత్తందారి వర్గాల దుర్మార్గాలను ప్రతిఘటిస్తూ గ్రామ, గ్రామాన ప్రతిఘటన పోరాటం ప్రారంభం కావాలన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అంగన్వాడీలను,రేషన్ డీలర్లను, ఫీల్డ్ అసిస్టెంట్లను మారుస్తున్నారని, అధికారులను బదిలీలు చేస్తున్నారని ఇది అప్రజాస్వామీక చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్, బ్రహ్మంగారి మఠం మండల కార్యదర్శి జి.సునీల్ కుమార్, సిపిఎం శాఖ కార్యదర్శులు, సభ్యులు హాజరయ్యారు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పులివెందుల, నవంబర్ 10 , ప్రభాతవార్త :



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని వేంపల్లి మండల పరిశీలకులు తెదేపా నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల లోని టిడిపి కార్యాలయంలో వేంపల్లి మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సిఎం నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, పారదర్శక పాలనను అమలు చేస్తోందన్నారు. లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన సహాయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సీఎంకు, బిటెక్ రవికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కోళ్ళబైలు కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :



ఏఓకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న కోళ్ళబైలు గ్రామ పంచాయితీ కార్యదర్శి మంజులపై చర్యలు తీసుకోవాలంటూ బహుజన యువసేన ఆధ్వర్యంలో ప్రజలు సోమవారం సబ్‌కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని ఏఓ నిర్మలాదేవికి కోళ్ళబైలు గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి మంజుల ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. గతంలో కూడా కార్యదర్శి అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా సంబంధిత అదికారులు చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బివైఎస్ నాయకులు, పంచాయితీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైకాపా కోటి సంతకాల సేకరణ

మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలల పిపిపి విధానాన్ని వ్యతిరేకించే సత్తా కూటమి నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. కోళ్ళబైలులో భూకబ్జాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలపై ప్రశ్నిస్తే టిడిపి వారికి షాక్ కొట్టినట్లు గిలగిలలాడారని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణపై ఎందుకు మాట్లాడారని ప్రశ్నించారు. పిపిపి విధానంతో సామాన్య ప్రజలకు వైద్యం దూరం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, నియోకవర్గ పరిశీలకులు అనూషారెడ్డి, ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైసిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షమీంఅస్లాం, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, రఫి, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, శారదారెడ్డి, పాల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా 12న పట్టణంలో భారీ ర్యాలీ చేపటటనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించడం జరిగిందన్నారు.



రచ్చబండలో పాల్గొన్న దృశ్యం

## "నాన్న డైరీ" చిత్ర నిర్మాణం ప్రారంభం

పీలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:



క్లాప్ ఇస్తున్న నిర్మాత కోటి పాలకుంట

పీలేరులో "నాన్న డైరీ" చిత్ర నిర్మాణం ప్రారంభమైంది. సోమవారం మండలంలోని అగ్రహారం శ్రీఅష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజా కార్యక్రమంతో పాటు చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఆల్ ది బెస్ట్ ఖాదర్ డైలాగ్‌కు నిర్మాత కోటి పాలకుంట క్లాప్ ఇచ్చి సినిమా చిత్రీకరణ ఆరంభించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబ జీవితం నేపథ్యంతో తండ్రీ కొడుకుల ఎమోషనల్ సెంటిమెంట్ కథాంశంతో "నాన్న డైరీ" టైటిల్ కు ప్రతి పేజీ వెనుక ఓ కన్నీటిగాథ సబ్ టైటిల్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ది బ్రెయిన్ సినిమా నిర్మాత, హీరో జయచంద్ర నాయుడు, ఇది ఎంత కథ సినిమా హీరో జగదీష్, రచయిత, కళాకారుడు కటారి రామయ్య, మాజీ ఎంపిటిసి భాను ప్రకాష్ రెడ్డి, నీలిమారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు పలువురు నటీనటులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పర్యటనపై విమర్శలు చేయడం తగదు

పీలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈనెల 8, 9 తేదీలలో చిత్తూరు జిల్లాలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొని, కుంకి ఏనుగుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం, ఏనుగుల వలన రైతుల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అటవీ శాఖ అధికారులను సూచించడం, ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు సినిమా షూటింగ్లకు వచ్చి వెళుతున్నట్లు విమానాల్లో ప్రయాణం చేస్తున్నాడని వైసిపి నాయకులు విమర్శించడం వారికి తగదని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి హితవు పలికారు. పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, జనసేన పార్టీ పీలేరు మండల కార్యదర్శి రాజేష్, చిరంజీవి, యువత అధ్యక్షులు మణి, గాలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డిదేవర జాతర

ముద్దనూరు, నవంబర్, 10, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఉప్పులూరు గ్రామంలో ఆదివారం సోమవారం గ్రామ ప్రజలు యాదవుల సమక్షంలో ఘనంగా దొడ్డిదేవర జాతరను నిర్వహించారు. పూర్వకాలం నుంచి ఆచారంతో వర్షాలు సమృద్ధిగా పడి పాడి పశువులతో కలకల ఆడాలని పూర్వీకుల ఆచారం ప్రకారం గొర్ల మందల సమీపంలో రంగువల్లిలతో ముగ్గులు ఏర్పాటు చేసి గొర్లను ముగ్గుపై నడిపించారు. అనంతరం గ్రామంలో కటారు గంపలతో బోల్లి ఆవును ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సోదరులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## గుజ్జుల ఈశ్వరయ్యకి స్వాగతం

పీలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:



స్వాగతం పలుకుతున్న దృశ్యం

సిపిఐ నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్య సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరులో స్వాగతం పలికి శాలువతో, పూలమాలలతో, సత్కరించిన ప్రజా సంఘ నాయకులు బాస్ రాష్ట్ర కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణికుమార్, జెట్టి మల్లికార్జున, దుర్గాప్రసాద్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు తపాయి బేబీ మహిళా నాయకురాలు హసీనా తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధికి అడ్డుగా ఆ నలుగురు

పొద్దుటూరు నవంబర్ 10 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి ఆ నలుగురు అడ్డుగా మారారని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష విమర్శించారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గత కొన్ని రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఆయన స్పందించారు. అధికార ప్రతిపక్ష పార్టీల ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా ప్రొద్దుటూరులో ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉన్నారని అయినా పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రొద్దుటూరు అభివృద్ధిని పక్కనపెట్టి ఇద్దరు నేతలు ఆరోపణలు ప్రత్యారోపణలతో సమయాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు పట్టణంలో పెరుగుతున్న జూదం మద్యం వ్యసనాలపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తానన్నారు. మన ప్రొద్దుటూరులో మనమే మార్చుకోవాలని గత 40 ఏళ్లుగా ఉన్న నాయకులు అభివృద్ధిని విస్మరించారని భవిష్యత్తులో నాయకులను మార్చాల్సిన అవసరం ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కేంద్రానికి పేరు మదనపల్లె అనే పెట్టాలి

మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :



నూతనంగా ఏర్పాటు కాబోతున్న మదనపల్లె జిల్లా కేంద్రానికి మదనపల్లె అనే పేరు పెట్టాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి పేరు సంబంధించి కులసంఘాలు ప్రముఖుల పేర్లు పెట్టడం సభబు కాదన్నారు. బ్రిటీష్‌కాలం నుంచి మదనపల్లెకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. వారి పరిపాలనలోనే మదనపల్లె అతిపెద్ద రెవెన్యూ డివిజన్‌గా అవతరించిందన్నారు. గత రెండు రోజులుగా కులసంఘాల వారు వారి వారి కులాలకు చెందిన ప్రసిద్ధిగాంచిన వారి పేర్లు పెట్టాలని చెప్పడం భావ్యం కాదన్నారు. ఎవరికి వారు తమకు తోచిన పేర్లు పెట్టాలని చెప్పడం సమంజసం కాదన్నారు. అందరికి అమోదయోగ్యమైన మదనపల్లె జిల్లాకు మదనపల్లె పేరునే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మదనపల్లెను జిల్లాగా ప్రకటిస్తుండడం పట్ల ప్రజలందరూ హర్షించాలన్నారు.

## ఉలవల 300క్వింటాళ్ళు మంజూరు

నిమ్మనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :



ఉలవలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నిమ్మనపల్లె మండలానికి ఉలవలు 300క్వింటాల్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం నిమ్మనపల్లె మండలంలో అగ్రహారం బండ్లపై రైతు బరోసా కేంద్రాల్లో ఉలవలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని మిగతా రైతు సేవాకేంద్రాల్లో మంగళవారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## వైభవంగా సిద్దగురు స్వామి ఆరాధన..

**పెండ్లిమర్రి, నవంబరు 10, ప్రభాతవార్త:**

మండలంలోని చెర్లోపల్లెలో వెలసిన సిద్ధగురు స్వామి ఆరాధనను భక్తులు సోమవారం వైభవంగా నిర్వహించారు. అలాగే సిద్ధగురు స్వామిని మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, సాయినాథ్‌శర్మలు సిద్ధగురు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. జిల్లా పరిషత్ వైస్‌చైర్మన బాలయ్య స్వామిని దర్శించుకున్నారు. బండలాగుడు పోటీలు ఆలయ సమీపంలో నిర్వహించి గెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులు ప్రదానం చేశారు. చెర్లోపల్లెలో సిద్ధగురు స్వామి ఊరేగింపు డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపులో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంల ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గోశాలలో ప్రత్యేక అభిషేకాది పూజలు

**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:**



హంపి క్షేత్రం కర్ణాటక నుంచి శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హింపి విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానాధీశులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామిజీ వారు శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమం మరియు గోశాల, ఉప్పరపల్లి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభిషేకాధి పూజా కార్యక్రమాలలో పాల్గొని అనంతరం గోశాలను సందర్శించి భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనములు అందజేశారు.

## 20 బస్తాల చౌకబియ్యం పట్టివేత

**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:**



అక్రమంగా తరలిస్తున్న 20 బస్తాల చౌకబియ్యం వన్‌టౌన్ పోలీసులు స్థానిక సాయిబాబా దేవస్థానం వద్ద అదుపులోకి తీసుకొని వాహనాన్ని నడిపే డ్రైవర్ జయన్న రేషన్ బియ్యం సరఫరా చేసే సుబ్బయ్యలను అరెస్టు చేసి కోర్టుకు వారిని సోమవారం తరలించామని వన్‌టౌన్ సీఐ తిమ్మారెడ్డి విలేకరులకు తెలిపారు. శనివారం సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీలో భాగంగా వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఈ వ్యవహారంలో సుబ్బయ్య కుమారుడు సృజన్ పాత్ర ఉందని అతన్ని కూడా అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

## ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**కడప క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:**



జిల్లా పోలీసు కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 179 ఫిర్యాదులు పీజీఆర్‌ఎస్‌కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి

**కడప క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ సీఐ డీకే జావీద్ సూచించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని ఎస్పీ బంగ్లా సర్కిల్ వద్ద రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచిస్తూ సైన్‌బోర్డులను, బారికేడ్లను ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ జావీద్ మాట్లాడుతూ మైనర్‌లు డ్రైవింగ్ ప్రమాదాలకు సంకేతమని, తల్లిదండ్రులు ఎవరూ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో వెళ్లే వారు సీటు బెల్టు ధరించాలన్నారు. అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని సీఐ సూచించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడొద్దని, కుటుంబమంతా వమీ మీద ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలని వాహనాన్ని బాధ్యతతో నడిపి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవాలని ట్రాఫిక్ సీఐ జావీద్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సీపీ బ్రౌన్ జయంతి వేడుకలు

**కడప క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:**

తెలుగు భాషోద్ధరణకు విశేష కృషి చేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్(సీపీ బ్రౌన్) జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఏఎస్పీ (ఏఆర్) బి.రమణయ్య సీపీ బ్రౌన్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులు అర్పించి అనంతరం ఆయన సేవలను స్మరిస్తూ ప్రసంగించారు. 1798 నవంబరు 10న కలకత్తాలో జన్మించిన సీపీ బ్రౌన్ 1817లో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరి 1820 ఆగస్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా కూడా పని చేశారన్నారు. బ్రౌన్ తెలుగు నేర్చుకోవడంలో ఉన్న ఇబ్బందులను తొలగించడానికి శాస్త్రీయ విధానాన్ని రూపొందించారని తెలిపారు. ఆయన కేవలం భాషా పరిశోధకుడిగానే కాక తెలుగు, సంస్కృతం, హిందీతో సహా అనేక భారతీయ భాషలకు ఆంగ్ల అనువాదకుడిగా పేరు గాంచారన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో ఏవో వెంకటరమణ, ఆర్ఐలు శివరాముడు, శ్రీశైలరెడ్డి, టైటస్, సోమశేఖర్ నాయక్, ఆర్‌ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రజల భద్రతకు విజిబుల్ పోలీసింగ్

**కడప క్రైం, నవంబరు 10, ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు, ప్రజల మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## వైఎస్సార్సీపీ ర్యాలీని విజయవంతం చేయండి.

**పీలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:**

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకిస్తూ బుధవారం పీలేరు పట్టణంలో నిర్వహించే వైఎస్సార్సీపీ ర్యాలీని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా నుంచి తహశీల్దార్ కార్యాలయంలో వరకు నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి చక్రదర్‌నాయకులు భవనం వెంకటరమణా రెడ్డి. మహిరా ఇనంద్. లక్ష్మి, నాగరాజమ్మ, హరిత, అరుణ, రామకృష్ణ, నరసింహారెడ్డి, పెద్దోడు, భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, జనార్ధన్‌రెడ్డి, కాలనీచ్ని, బాబు.మల్లికార్జునరెడ్డి,లోక, రమేష్‌రెడ్డి, నరేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**సిద్ధవటం నవంబర్10 ప్రభాతవార్త**



సిద్ధవటం మండలం బాకరాపేటలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి భక్తులు తరలివచ్చారు. మండలంలోని భాకరాపేట గ్రామంలో వెలిసిన భవాని శంకర శివాలయంలో కార్తిక మూడవ సోమవారం సందర్భంగా శివపార్వతుల ఉత్సవమూర్తుల మూల విరాట్ విగ్రహాలకు కళ్యాణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మధు స్వామి మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవం సందర్భంగా గణపతి పూజ పుణ్యాహవాచనం, కంకణ ధార, జిలకర బెల్లం, మాంగల్య ధారణ, మంగళహారతి వంటి పూజా కార్యక్రమాలు జరిపి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ ప్రజలు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారని తెలిపారు.

## భక్తుల రద్దీతో శివాలయాలు..

**దువ్వూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని శివాలయాల్లో 3వ కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దువ్వూరులోని శ్రీ భీమలింగేశ్వర ఆలయం నందు ప్రత్యేక పూజలు, అభిషేకాలు అలాగే కోలాట ప్రదర్శన నిర్వహించారు. చింతకుంట గ్రామంలోని శివాలయంలో కూడా పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. అలాగే నీలాపురం, కానగూడూరు, జొన్నవరం మెట్ట వద్ద ఉన్న కాశినాయనా ఆశ్రమం నందు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అన్ని చోట్ల భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు.

## పరిపాలన విధానంపై ట్రైనీ ఐఏఎస్‌లు



**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 10 ప్రభాత వార్త**

గ్రామ పరిపాలన అధికారులు అధికారుల పని విధానం పై ఐ ఏ ఎస్ తన్మై ,హర్షవర్ధన్, తరుణ్ కుమార్ యాదవ్, హర్ష బాఫ్లై, డి ఆనంద్, లు సోమవారం మండలంలోని బి ఎర్రగుడి , కోనంపేట గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామ అధికారులపై పరిపాలన విధానంపై ఆరాధించారు రెవెన్యూ భూ సమస్యలు గ్రామాల అభివృద్ధి పై ఆయా గ్రామా అధికారులపై అడిగి తెలుసుకున్నారు కోనంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి ఆసుపత్రిలోని రోగులు చికిత్సలు పరిసరాలు ఆరోగ్య విధి విధానాలపై ఆరాధించారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి అధికారి గ్రామ సపరిపాలన గ్రామాల అభివృద్ధి ఆయా గ్రామ సమస్యలు గురించి ఒక అధికారిని ద్వారా అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా రెవెన్యూ, భూ సమస్యలు గ్రామాలలోని సమస్యలు, ఆరా తీశారు ఒక అధికారం గురించి వారి పరిపాలన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య పిఓపిఆర్డి ఉషారాణి పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3000 మందికి అన్నదానం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 10 ప్రభాతవార్త**



మూడవ కార్తిక సోమవారం సందర్భంగా సోమవారం ముక్తి రామలింగేశ్వర ఆలయం వద్ద దాదాపు 3000 మంది భక్తులకు వద్ది శ్రీనివాసులు ఆధ్వర్యంలో, భక్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఓబులరెడ్డి, శంకర్ రెడ్డి, సుబ్బరాయుడు, వంట మాస్టర్ గంజి శ్రీనివాసులు, కామనూరు రమణారెడ్డి, ఆడిటర్ సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**ఖాజీపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:**

కార్తీకమాసం 3వ సోమవారంను పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఖాజీపేటకు సమీపంలో ఉన్న నాగనాదేశ్వర స్వామి కోన పైన స్వయం భూ విభునిగా వెలసిన నాగ నాదేశ్వరుణ్ణి దర్శించుకోవటానికి భక్తులు వెల్లువలా వచ్చారు. భక్తులతో పోటెత్తిన నాగనాదేశ్వర కొండపైన ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ఖాజీపేట సీఐ వంశీధర్ మరియు దేవస్థాన సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకున్నారు. నాగనాదేశ్వరుని కొండ వద్ద మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ వృషభరాజములకు బండలాగుడు పోటీలను ప్రారంభించారు. పోటీలో గెలుపొందిన వృషభ రాజములకు మొదటి బహుమతి గా 50వేల రూపాయలు, 2వ బహుమతిగా 40వేలు, 3వ బహుమతిగా 30వేలు, 4వ బహుమతిగా 20వేలు, 5వ బహుమతిగా 10వేలు, 6వ బహుమతిగా 5000 రూపాయలను నిర్వాహకులు ప్రకటించారు. తదనంతరం శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కోన పైనున్న నాగ నాదేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కె .సి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రెడ్యం రవీంద్రారెడ్డి, వైస్ చైర్మన్ నంద్యాల సుబ్బయ్య, ఖాజీపేట ఎంపిటిసి డి.యస్ చంద్రభాస్కర్ రెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మీ రెడ్డి, తెదేపా మండల నాయకులు ఇరగంరెడ్డి ప్రతాపరెడ్డి, పుల్లూరు నాయకులు పల్లె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన పొలతల క్షేత్రం

**పెండ్లిమర్రి, నవంబరు 10, ప్రభాతవార్త:**



గంగనపల్లె సమీపంలో వెలసిన శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక 3వ సోమవారం సందర్భంగా హర హర శంభోశంకర అంటూ భక్తులతో పొలతల క్షేత్రం సోమవారం మారుమోగింది. అక్కదేవతలు, బండెన్న, కాశినాయన, పుట్టాంజనేయ స్వామిలను దర్శించుకొని పూజలు వైభవంగా నిర్వహించారు. పొలతల క్షేత్రంలో శ్రీ మల్లేశ్వర ఆలయ సమీపంలో వైభవంగా స్వామివార్ల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. వేదపండితులు కల్యాణం వైభవంగా నిర్వహించారు. భారీగా భక్తులు కల్యాణోత్సవానికి తరలివచ్చారు. చైర్మన్ రాజారెడ్డి, ఈవో కృష్ణానాయక్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పొలతల మల్లేశ్వర స్వామి ఆలయం నుంచి అక్కదేవతల ఆలయం వరకు డప్పు వాయిద్యాల మధ్య స్వామివార్ల ఊరేగింపు జరిగింది.

## గౌతమి, ప్రెసిడెన్సి యూనివర్సిటీ మధ్య ఒప్పందం

**పొద్దుటూరు నవంబర్ 10 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఫర్ ఉమెన్ మరియు ప్రెసిడెన్సి యూనివర్సిటీ బెంగళూరు మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా రెండు విద్యాసంస్థల మధ్య విద్యా సహకారం పరిశోధన ఆవిష్కరణలు మరియు విద్యార్థుల అభివృద్ధికి దారి తీసే పలు కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కే సి బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి ప్రిన్సిపల్ రామసుబ్బమ్మ డిప్లమా ప్రిన్సిపల్ ప్రకాష్ రావు ఉపకులపతి డాక్టర్ ఎస్ జె తిరువెంగడం వైస్ ఛాన్సలర్ డాక్టర్ శివ పెరుమాళ్ డాక్టర్ అబ్దుల్ షరీఫ్ డాక్టర్ ఎస్బి అనదిన్నె కో డైరెక్టర్ శ్రీ జోషి మనోహర్‌లు పాల్గొన్నారు.

## నిత్యపూజకోనలో శివపార్వతుల కళ్యాణం

**సిద్ధవటం నవంబర్ 10 ప్రభాతవార్త**



లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీనిత్య పూజకోనకు శివ భక్తులు పోటెత్తారు. మండలంలోని వంతాటిపల్లి గ్రామంలోని శ్రీ నిత్య పూజకోనకు కార్తీక 3 వ సోమవారం సందర్భంగా శివపార్వతులకు, మహాగణపతి పూజ, రుద్రాభిషేకం కుంకుమార్చన మహా నివేదన, మంగళహారతి తీర్థ ప్రసాదాలు పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం శివపార్వతుల ఉత్సవమూర్తుల విగ్రహాలకు కళ్యాణం నిర్వహించారు. ఇంచార్జ్ ఎండోమెంట్ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేశామన్నారు. మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, సిబ్బంది, చంద్ర, శివ భక్తులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌ల బృందం



**కురబలకోట, నవంబర్ 10 ప్రభాతవార్త :**

కురబలకోట మండలంలోని కనసానివారిపల్లె గ్రామ సచివాలయాన్ని సోమవారం ట్రైనీ ఐఏఎస్‌ల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలోని గ్రామ సచివాలయం, రైతు సేవాకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం, గ్రామ ఆరోగ్యకేంద్రం, ఎంపిపి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎన్‌టిఆర్ వృద్యాప్త ఫించన్లు, మహిళలకు ఉచిత గ్యాస్, ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, తల్లికివందనం, మధ్యాహ్న భోజనం, ఆరోగ్యవైద్యసేవలు, రైతుసేవా కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయ రంగానికి అందిస్తున్న సేవలను, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఎంపిపి పాఠశాల పనితీరు, మొక్కల పెంపకం తదితర పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. ట్రైనీ ఐఏఎస్‌లు పార్టీవ లమ, హరిప్రసాద్ పోతురాజు, అషీస్‌శర్మా, రిబోర్ బరద్వాజ్, పటీల్ కుషన్ బద్రాన్, ఆనంద్ ప్యారేలాల్‌లు మండల అధికారులను పలు ప్రశ్నలు వేసి సమాదానాలను రాబాట్టారు. ఎంపిపి భూదేవి, ఆ గ్రామ సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, ఎంపిడిఓ గంగయ్య, హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, వ్యవసాయ అధికారి అజిత, ఏపిఓ, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## సంతకాల సేకరణ

**బద్వేలు అర్బన్, నవంబర్ 10, ప్రభాతవార్త**



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఈరోజు బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీని వాసులు జిల్లా కార్యదర్శి డాక్టర్ విభాగం మరియు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షులు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ వెంకటేశ్వర్లు మండల అధ్యక్షుడు బోడపాడు రామ సుబ్బారెడ్డి మాజీ కేశవరెడ్డి జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ సునీల్ పట్టణ మున్సిపాలిటీ నాయకులు మండల జేపీసీ నాయకులు దాసరి పుల్లయ్య డాక్టర్ మునయ్య, పట్టణ అధ్యక్షులు సుందరాంరెడ్డి, మాజీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం

**కడప, నవంబర్ 10, ప్రభాతవార్త**



మోలానా ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మోలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కాలేజీ కడప మరియు ఖున్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో, మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ షేక్ రబ్బానీ భాష హాజరయ్యారు. ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది సహా అనేక మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో డాక్టర్ అష్రఫ్ రాజా,ఇమామ్ ఉల్ హక్, ఖాజా మొయినుద్దీన్, డాక్టర్ అబ్దుల్ ఖవ్వి, ఖాజాపీర్, షరీఫ్ అయజుద్దీన్, అక్బర్ అలీ, మస్తాన్, తౌసిఫ్, ఆల్కమ్, ఇలియాస్, ముక్తార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలి తెలుగు శాసనాలను సందర్శించిన హీరో సుమన్

**ఎర్రగుంట్ల, నవంబర్ 10,ప్రభాతవార్త:**

కలమల్ల గ్రామంలోనీ శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానము శాసనాలను తెలుగు హీరో సుమన్ సోమవారం నాడు సందర్శించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికిన అనంతరం తొలి తెలుగు శాసనాలను పరిశీలించిన హీరో సుమన్ గారికి చాలువతో సన్మానం చేసి స్వామివారి పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాల అందించారు. రేనాడు ప్రాంతాన్ని పరిపాలించినటువంటి ఎరుకల్ ముత్తురాజు ధనంజయుడు అనే మహారాజు తొలి తెలుగు శాసనం వేసి తొలుతగా నిర్మించబడిన దేవస్థానములను వాటి చరిత్రలను తెలుసుకోవడానికి కలమల్ల గ్రామానికి విచ్చేసి దేవాలయాలను దర్శించిన అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగు భాషకున్న ఔన్నత్యాన్ని ఈ తరం వాళ్లకు అందించేలా మహామ్మాన్యుతమైన ఆలయాలు చరిత్ర కలిగిన శాసనాలు వాటిని సంరక్షించాలనీ హీరో సుమన్ స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి చరిత్ర గల శాసనాలు అభివృద్ధికి తోడ్పడుతానని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ తరం యువతకి తెలుగు భాష అమృతాన్ని అందించేలా ఒక మంచి సినిమా కలమల్ల గ్రామంలో ఎర్రగుడిపాడు గ్రామలో సినిమా షూటింగ్ చేస్తానని గ్రామస్తులకు తెలియజేశారు.



## పోక్సో చట్టం అబ్బాయిలకూ, అమ్మాయిలకూ సమానంగా వర్తిస్తుంది

(బాలల లైంగిక వేధింపుల కేసుల్లో లింగ భేదం లేదని స్పష్టం చేసిన కర్ణాటక హైకోర్టు)

**బద్వేలు లీగల్, నవంబరు 10 ప్రభాతవార్త :**

లైంగిక నేరాల నుండి బాలల రక్షణ కోసం అమలయ్యే పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్) చట్టం-2012 కేవలం బాలికలకే కాకుండా బాలురకు కూడా సమానంగా రక్షణ కల్పిస్తుందని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసింది. లైంగిక దాడి కేసులో లింగ భేదం ఉండదని, పురుషులతో పాటు మహిళలు కూడా లైంగిక నేరాలకు పాల్పడే అవకాశం వుందని, దోషులెవరైనా సరే ఈ చట్టం క్రింద శిక్షను అనుభవించి తీరాల్సిందేనని ధర్మాసనం పేర్కొంది. పోక్సో చట్టం పురుషులకూ, మహిళలకూ సమానంగా వర్తిస్తుందని కూడా తెలిపింది. వివరాలలోకి వెళితే... కర్ణాటకలోని ఓ కేసులో 13 ఏళ్ళ పొరుగింటి బాలుడిపై 48 ఏళ్ళ ఆర్ట్ టీచర్ పదేపదే లైంగిక దాడికి పాల్పడిందనే ఆరోపణలు వచ్చాయి. దీంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ సదరు మహిళ హైకోర్టులో పిటీషన్‌ను దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై విచారించిన జస్టిస్ ఎం.నాగ ప్రసన్న ధర్మాసనం సదరు మహిళా విజ్ఞప్తిని తిరస్కరిస్తూ నిందితులు పురుషులా? లేక మహిళలా? అనేది అవసరమని, నేరం జరిగిందా? లేదా? అనే అంశం ముఖ్యమని పేర్కొంటూ పోక్సో చట్టం లింగ వివక్ష చూపదని తెలిపింది. 2019లో జరిగిన సవరణల వల్లే పోక్సో చట్టం "జెండర్" న్యూట్రల్‌గా మారిందని ధర్మాసనం వెల్లడిస్తూ ఈ చట్టంలోని సెక్షన్ క్రింద వున్న "పర్సన్" అనే పదానికి అర్థం పురుషులు మాత్రమే అని కాదని సుస్పష్టం చేసింది. బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వెల్లడైతే పురుషులైనా, మహిళలైనా శిక్షార్హులేనని ధర్మాసనం వివరించింది. 2007 లో ప్రభుత్వ అధ్యయనం ప్రకారం లైంగిక వేధింపుల బాధితులలో 54.4 శాతం మంది అబ్బాయిలు కాగా, 45.6 శాతం మంది అమ్మాయిలు ఉన్నారని ధర్మాసనం గుర్తు చేసింది. కాగా ఐపీసీలోని అత్యాచార చట్టం తరహాలోనే పోక్సో చట్టంలోనూ పురుషులను మాత్రమే నిందితులుగా గుర్తించాలన్న నిందితురాలి తరుపు న్యాయవాది వాదనలను ధర్మాసనం త్రోసిపుచ్చుతూ పోక్సో చట్టం ప్రకారం "లైంగిక వేధింపులు" అనే పదానికి విస్తృతమైన అర్థం వుందని, ఈ కేసులో ఐపీసీలోని "అత్యాచారం" లాంటిది కాదని, 13 ఏళ్ళ బాలుడికి ఒక మహిళతో లైంగిక సంబంధం పెట్టుకునే సామర్థ్యం వుండదన్న వాదనను ధర్మాసనం తిరస్కరించింది. ఈ కేసు ధర్యాప్తును ట్రయల్ కోర్టుకు అప్పగిస్తూ సాక్ష్యాధారాల ప్రకారం నిందితురాలిపై ధర్యాప్తు కొనసాగించి శిక్షించాలని కూడా ధర్మాసనం ఆదేశిస్తూ తే.18-8-2025 దీన ఈ తీర్పును వెలువరించింది. (క్రిమినల్ పిటీషన్ నెం.12777/2024 ననన ఎదిరి స్టేట్ ఆఫ్ కర్ణాటక మరి ఒకరు)

## స్మశానాన్ని వదలడం లేదని ఫిర్యాదు

**రాజంపేట, నవంబర్10 ప్రభాతవార్త**



ధర్నా చేస్తున్న దృశ్యం

రాజంపేట మండలం చవన వారి పల్లి పంచాయతీ గోపమాంబా పురం ఉప్పరపల్లి గ్రామస్తులు స్మశానము అక్రమణ నుంచి విడిపించి న్యాయం చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. తరతరాలుగా మా పూర్వీకులను కూడా అక్కడే ఖననం చేసేవారని, రాను రాను స్మశానాన్ని కూడా పక్కన ఉన్న రైతులు ఆక్రమించి అన్యాయం చేశారని కలెక్టర్‌కు పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఈ రోజు రాయచోటి ఆహ్వాన వేదికగా వచ్చిన శుభ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు శ్రీకృష్ణదేవరా జిల్లా కార్య దర్శి వంగిమల రంగారెడ్డి మరి కొంతమంది ఆ రైతు సంఘం నాయకులు ఈ శ్వరయ్యకి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.

## దేశాభివృద్ధి యువత ధ్యేయం కావాలి

**పీలేరు నవంబర్ 10 ప్రభాతవార్త :**



సినీ నటుడు ఆలీతో మైనారిటీ నాయకులు

భారతదేశ అభివృద్ధి యువత ధ్యేయం కావాలని ప్రముఖ సినీ నటుడు ఆలీ అన్నారు. కడపలో జరిగిన అమీన్ పీర్ పెద్దదర్గా ఉత్సవాలకు హాజరైన సినీ నటుడు ఆలీని పీలేరు నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని, భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలన్నారు. సర్వ మతాల సమాహారంగా విరాజిల్లుతున్న మన దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని, ముఖ్యంగా సామరస్యాన్ని, సోదర భావాన్ని అలవర్చుకోవాలన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామం ప్రపంచ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,కేంద్ర ఉక్కు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అలీ భాయ్, నాయకులు ఆబిద్, కాలేషా,జాకీర్, అమిన్ పీర్, సమీ, ఇమ్రాన్, యూసుఫ్, హరిప్రసాద్ రెడ్డి, రమణ, మణి తదితరులు పాల్గొన్నారు.


వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

| కడప జిల్లా | అన్నమయ్య జిల్లా |
| --- | --- |
| లింగాల, కమలాపురం, | వీరబల్లి, గుర్రంకొండ, |
| యర్రగుంట్ల, పోరుమామిళ్ల, | కలకడ, వాయల్పాడు, |
| కొండాపురం, రైల్వేకోడూరు | మొలకలచెరువు, |
| ఓబులవారిపల్లె | చక్రాయపేట, బి.కొత్తకోట |

ఇంటర్వ్యూ తేది : 15.11.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086